విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శనివారం 13 డిసెంబర్ 2025

# అనంతపురంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ..

అనంతపురము, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర (అటల్ ఆశయం – మోదీతో సుసాధ్యం ) కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శా–సనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, పభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేష్ తదితరులతో కలిసి పాల్గొని నేటి శుక్రవారం అనంతపురము నగరంలోని గుత్తి రోడ్డు నందు భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ చేసి.. వాజ్ పేయి విగ్రహానికి పూల మాలలు వేసి మంత్రులు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

– ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అయింది.

– ఈ కార్యక్రమ ముఖ్య అతిథి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ దేశం నాది... ఈ దేశం కోసం నేను అని నమ్మిన మహానుభావుడు, దేహం ముక్కలైనా దేశం ముక్కలు కానివ్వబోనని చెప్పిన వారు అటల్ బిహారీ వాజ్ పేయి, మోదీ జీ అని కొనియాడారు. ప్రతి ఒక్క పౌరుడి గుండెలోనూ ధైర్యం ఉంది, బలమైన నాయకత్వం ఉందనీ అన్నారు. దేశానికి చాలా కాలం కిందట మనకు అణుశక్తి లేకపోవడం వలన మనం బలహీనులుగా ఉన్నామని, దాని నుండి మనం అణుశక్తి దేశంగా నిలబడేలా అటల్ బిహారీ వాజ్ పేయి గారి సారథ్యంలో పోక్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచదేశాలకు మన భారత దేశ సత్తా చాటి చెప్పారన్నారు. ఆ కార్యక్రమానికి ఏపీజే అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో నిర్వహించారని, గొప్ప కార్యక్రమం అన్నారు. నాటి నుండి నేటి వరకు గొప్ప దేశంగా ఎదిగిందంటే అణు దేశంగా ఉండడం, కార్గిల్ ను స్వాధీనం చేసుకోవాలనుకున్న పాకిస్తాన్ కి మన సైన్యం ద్వారా బుద్ధి చెప్పిన గొప్ప వ్యక్తి అటల్ జీ అని అన్నారు. ఒక్క ఓటుతో ప్రధాని పదవిని వదులుకున్నారు అని మంచి విలువలు, సిద్ధాంతం కలిగిన రాజయకీయ నాయకులు అన్నారు. నేడు మోదీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో ముందుకు దూసుకు వెళ్తున్నదని అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శనీయులు అన్నారు. అటల్, మోదీ..సుపరిపాలన యాత్ర గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అటల్ యాత్రకు సంపూర్ణ మద్దతుతో కార్యక్రమంలో అందర్నీ పాల్గొనాలని సూచించారని పేర్కొన్నారు. ఓటుతో కూటమి ప్రభుత్వం గెలిచిన నాటి నుండి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు పోతున్నట్లు తెలిపారు.

– మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల అభిమానం చూరగొన్న మంచి విలువలు ఉన్న రాజనీతిజ్ఞుడు, కవి హృదయం కలిగిన వారు అటల్ బిహారీ వాజ్ పేయి గారు అని కొనియాడారు. నేను పరాజయాన్ని అంగీకరించను... కొత్త మార్గాన్ని ఏర్పాటు చేస్తాను అని లక్ష్యాన్ని సాధిస్తాను అని తన కవిత్వంలో పేర్కొన్నారన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాల సమస్యలపై ఆయన స్పృశించారు అని అన్నారు. ఒకే సిద్ధాంతాన్ని... ఒకే పార్టీని నమ్ముకుని జీవించారని అన్నారు. పేదరికంలో పుట్టిన వారని, విద్య అందిస్తే భావితరాల జీవితం



బాగుంటుందని ఉచిత నిర్బంధ విద్య సమగ్ర శిక్ష అభియాన్ అమలుతో... గ్రామీణ ఉపాధి హామీ, గ్రామీణ్ రోజ్ గార్ యోజన అమలు చేసి గ్రామాల్లో ప్రజలకు పనులు కల్పించి, కిసాన్ క్రెడిట్ కార్డులు అందించి రైతులకు ఆర్థిక చేయూత అందించారు అని అన్నారు. దేశ స్థితగులు మార్చి ఉన్నతంగా కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించేలా చేసి, ఆర్థిక సంస్కరణలు తెచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. పీఎంజివైస్వై ద్వారా గ్రామాలకు రహదారులు అభివృద్ధి ఎంతగానో చేశారన్నారు. స్వర్ణ చతుర్భుజి ద్వారా రహదారులు అభివృద్ధి చేయడం ద్వారా అంచెలంచెలుగా ఎక్స్ప్రెస్ హైవే లు, మౌలిక సదుపాయాలు కల్పన మెరుగు పడితే పారిశ్రామికంగా ఎంతగానో అభివృద్ధి అవుతుందని, స్థానికులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా చెప్పాలంటే నదుల అనుసంధానం చేయడం ద్వారా కరువు కాటకాల నుండి విముక్తి చేసేలా అనేక సంస్కరణలు చేశారని అన్నారు. సుపరిపాలన అందించిన ఆయనకు ఎలాంటి అవినీతి మచ్చ లేదు. నిష్కళంక వ్యక్తిత్వం వాజ్ పేయి గారిది అని పేర్కొన్నారు. కమ్యూనికేషన్, పోర్ట్ కనెక్టివిటీ, పొలిటికల్ కనెక్టివిటీ కి పునాది వేసిన గొప్ప వ్యక్తి మన అటల్ జీ అని అన్నారు. మన దేశ సమగ్రతకు ఎంతగానో కట్టుబడి ఉన్నారని, పోక్రాన్ అణ్వాయుధ పరీక్ష చేసి మన దేశ సత్తా ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. మన దేశంలో మోదీ జీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచం మొత్తం మన దేశం వైపు చూస్తోందని, అలాగే మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని అన్నారు.అటల్ బిహారీ వాజ్పేయి గారి పాలనలో సుపరిపాలన, జాతీయ ఐక్యత, సమగ్ర అభివృద్ధి విధానాలు దేశానికి సరికొత్త దిశను చూపించాయని, దేశం ఎలా ముందుకు సాగాలని దూరదృష్టి కలిగిన నాయకులు అటల్ జీ అని తెలిపారు. వారి ఆశయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కొనసాగిస్తూ ఈ పథకాలను మరింత విస్తరించారని అన్నారు.

– బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ అటల్ జీ ఒక చిన్న బడి పంతులు బిడ్డగా తన విలువలు కలిగిన జీవితంతో అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచ వ్యాప్తంగా గర్వించదగిన ఒక నాయకుడిగా ఎదిగారు అని అన్నారు. 1957 లో బలరాంపూర్ అనే నియోజకవర్గం నుండి గెలిచారని, గొప్ప రాజకీయ విలువలు కలిగిన ఉన్నతమైన వ్యక్తి అన్నారు. ఇతర దేశాల దురాక్రమణలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భారత దేశం బలపడడానికి పలు చర్యలు చేపట్టారన్నారు. కూటమి సభ్యులు అందరం కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాల ఏర్పాటుతో బస్సు యాత్ర కార్యక్రమాన్ని వారి శత జయంతి వేడుకల నేపథ్యంలో సమన్వయంతో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

– ఎంపీ మాట్లాడుతూ ఈ రోజు చాలా సుదినం అని, ప్రపంచ వ్యాప్తంగా ఆమోద యోగ్యమైన విలువలు కలిగిన రాజకీయ నాయకులు మన అటల్ బిహారీ వాజ్ పేయి గారు అని, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. 25 వ తేదిన అమరావతి నందు అటల్ జీ విగ్రహ ప్రతిష్ఠ పెద్దగా నిర్వహించడం జరుగుతోందని అన్నారు. గ్రామీణ రహదారులను జాతీయ రహదారులకు అనుసంధానం చేయడం, గ్రామాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు, కార్గిల్ యుద్ధ సమయంలో ఆయన స్ఫూర్తి సమగ్ర శిక్ష అభియాన్ అమలు, మహిళలకు గ్యాస్ అందించిన గొప్ప వారు అటల్ జీ అని, ఒక్క ఓటుతో ప్రధాన మంత్రి పదవి వదులుకున్న విలువలు కలిగిన నాయకుడు అని కొనియాడారు.

– రాయదుర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వాజ్ పేయి గారి హయాంలో తాను పనిచేయడం, వారితో కలిసి మాట్లాడడం ఎంతో గొప్ప అనుభవం అని అన్నారు. నదుల అనుసంధానం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అభివృద్ధి కార్యక్రమంలో వాజ్ పేయి గారి కృషి అనిర్వచనీయం అని పేర్కొన్నారు. భారత మాత ముద్దు బిడ్డ భారత రత్న వారిని మనం స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ధర్మవరంలో ప్రారంభమైన అటల్ మోదీ – సుపరిపాలన బస్సు యాత్ర నిన్నటి బుధవారం ప్రారంభమైందని, కూటమి నేతలు ఎంతగానో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తుందని, మన రాష్ట్ర అభివృద్ధికి దేశంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోందనీ అన్నారు.

– ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ అటల్ జీ చాలా గొప్ప నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో అదృష్టం భావిస్తున్నాను అని పేర్కొన్నారు.

– ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వాజ్ పేయి గారు ఆదర్శనీయులు అని, గొప్ప నాయకులు అని గుర్తు చేశారు.

– ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గ్రామాలు, రహదారులు అభివృద్ధికి అటల్ బిహారీ వాజ్ పేయి గారి సేవలు ఎనలేనివి అన్నారు.

– అహుడా చైర్మన్ వరుణ్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి గారి శత జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించుకున్న కార్యక్రమంలో మాట్లాడుతూ వారి సేవలు ఎన్నలేనివి అని ప్రశంసించారు.

– మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ నూటికో కోటికో ఒక్కరు అన్నట్లు మన భారత దేశానికి ప్రధానమంత్రిగా ఉండి సుపరిపాలన అందిస్తూ అటల్ బిహారీ వాజ్ పేయి అన్ని రంగాలలో దేశాన్ని ముందుకు నడిపించడం జరిగిందనీ అన్నారు. విలువలు కలిగిన రాజకీయాలు ఆయన చేశారనీ, ప్రతి జిల్లాలో అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహాల ఏర్పాటు ఎంతో సంతోషకరం అని అన్నారు. అనంతరం వాజ్ పేయి గారి మొమెంటోలను అందచేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది

## ప్రతిభలో విభిన్న ప్రతిభావంతులే మిన్న

పుట్టపర్తి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
సమాజంలో సకలాంగులతో పాటు దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు.
పుట్టపర్తి సాయి అరామం లో శుక్రవారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,దివ్యాంగుల సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి తో కలసి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతిభలో దివ్యాంగులు సకలాంగులకు దీటుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. వికలత్వం శరీరానికి మాత్రమే కానీ మేధస్సుకు కాదన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రీడల్లో రాణించి ఖ్యాతి సంపాదిస్తున్నారని అందుకు ఉదాహరణ ఈ మధ్య అంధుల మహిళల క్రికెట్ ఛాంపియన్ గా భారత్ జట్టు నిలిచిందని ఆ జట్టుకు నాయకత్వం వహించిన మన ప్రాంత కుమారి దీపికానే ఉదాహరణ అన్నారు. అదేవిధంగా భౌతిక శాస్త్రంలో స్టీఫెన్ విలియం ఫకింగ్, సుధా చంద్రన్ ,శేఖర్ నాయక్,టీ సీ దీపికా లాంటి ఎంతో మంది శాస్త్రవేత్తలుగా క్రీడాకారులుగా సినీ గాయకులుగా నాట్య కళాకారులుగా వివిధ రంగాల్లో రాణించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొట్ట మొదటి సారిగా పెన్షన్లను రెట్టింపు చేసి దివ్యాంగులకు ఆర్థికంగా చేయూత నిచ్చి అండగా నిలిచారని పేర్కొన్నారు. దేశంలో అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని విమర్శించారు. అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సంకల్పం ఉంటే సకలాంగులకు దీటుగా దివ్యాంగులు ఏదైనా సాధించవచ్చని కొన్ని రంగాల్లో అక్షరాల నిరూపిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సకలంగుల కంటే దివ్యాంగులు అత్యంత ప్రతిభావంతులని కొనియాడారు. దివ్యాంగులు అంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రత్యేక అభిమానం అని అందుకే కూటమి ప్రభుత్వంలో ఆ రంగాలకు ఏడు వరాలు ప్రకటించారని అందుకు



ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించే విధంగా అవకాశం కల్పించాలని పేర్కొన్నారు అంతేకాకుండా మహిళలకు ఇచ్చిన విధంగానే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి పెద్దపీటవేశారని గుర్తు చేశారు. వికలాంగులకు జిల్లా కేంద్రంలో వికలాంగుల భవన్ ఏర్పాటు చేయాలని వారు కోరిక మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.
అదేవిధంగా ఇల్లు ఇంటి పట్టాలు పెన్షన్లు రేషన్ కార్డులు తోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులు ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు వికలత్వం కలిగిన కళాకారులు ప్రదర్శించిన నాట్యాన్ని తిలకించారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, నారాయణస్వామి చేతులమీదుగా ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, డి ఆర్ డి ఏ వెలుగు పిడి నరసయ్య ,దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు డీఎస్డీఓ కిషోర్ ,రాష్ట్ర వడ్డెర్ల డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,,టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,వివిధ విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
వజ్రకరూరు శ్రీ శక్తి భవనంలో శుక్రవారం వినాయక మండల సమైక్య వికలాంగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వికలాంగుల హక్కులు, సదుపాయాలు, సామాజిక గుర్తింపు పెంపు లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, సంఘ నాయకులు మంచి స్పందన ఇచ్చారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి, ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు హరి ప్రసాద్ యాదవ్, సామాజికవేత్త బెంజిమెన్ హాజరయ్యారు.
అతిథులు మాట్లాడుతు సమాజంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన ప్రభుత్వ సదుపాయాల అమలు, పథకాల ప్రాప్తి, విద్య%–%ఉద్యోగాల్లో వచ్చే అడ్డంకులపై వివరంగా చర్చించారు. వికలాంగులపై అవగాహన పెంపు, వారికి సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ప్రభుత్వమే కాకుండా, సమాజం కూడా భుజం తోడిస్తూ ముందుకు రావాలని సూచించారు.




కార్యక్రమంలో వీఆర్వోలు, మండలంలోని విభిన్న ప్రతిభావంతులు, సంఘ నాయకులు, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు సజావుగా నిర్వహించగా, పాల్గొన్న వికలాంగులకు అవసరమైన సమాచారం, సలహాలు అందించారు.సమైక్య వికలాంగుల సంఘం తరపున అతిథులకు సన్మానాలు అందజేశా–రు

## ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ

ధర్మవరం, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
అటల్%–%మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా పట్టు కేంద్రమైన ధర్మవరం పట్టణంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిన సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు కార్యక్రమానికి హాజరైన ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్‌పేయి గారి విగ్రహ ఆవిష్కరణ చేపట్టడం మాకు గౌరవకారణం. ఇటువంటి చారిత్రాత్మక కార్యక్రమం ధర్మవరంలో నిర్వహించే అవకాశం ఇచ్చిన రాష్ట్ర బీజేపీకి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి పిలుపు మేరకు, నిన్నటి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి, బహిరంగ సభకు కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఈ నియోజకవర్గ ప్రజలందరూ గొప్ప ఐక్యతతో హాజరై ఈ కార్యక్రమాన్ని



ఘనవిజయం చేయడం అభినందనీయం. ప్రజల ఈ ప్రేమ, మద్దతు, విశ్వాసం మాకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి శక్తినిస్తుంది అని అన్నారు.
అదే విధంగా నిన్నటి కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రభుత్వ అధికారులు, అనధికారులు, కూటమి నాయకులు, ముఖ్యంగా క్రమశిక్షణతో భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసు శాఖకు, జిల్లా ఎస్పీ గారికి, ధర్మవరం డీఎస్పీ గారికి మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని హరీష్ బాబు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మీ అందరి సహకారం అలాగే కొనసాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి తరఫున కోరుకుంటున్నాను అని తెలిపారు

## రాయదుర్గంలో న్యాయవాద అవగాహన సదస్సు

రాయదుర్గం, డిసెంబర్ 12 (అనంత ప్రభ)
మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ, మరియు జూనియర్ జడ్జి డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు ఆవరణలో అడ్వాకసీ మీటింగ్ మరియు న్యాయ వాద సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ మీటింగ్ లో సివిల్ జడ్జి రమ్య గారు మాట్లాడుతూ మనం పని చేసే ఉద్యోగం లో మనం ప్రజల దగ్గరికి ప్రతి చిన్న విషయాలు హెల్త్ గురించి ఎలా కేర్ తీసుకొని ఎలా ఉండాలి,ఎలా జాగ్రత్త పడాలి, అనేది అలానే గవర్నమెంట్ అందించే ఉచిత సేవలు ఎక్కువగా ప్రజల దగ్గరికి తీసుకొని వెళ్ళండి అలానే మీకు ఏవైనా అనుకోని చిన్నపాటి ఇష్యూ లు జరిగితే వాటిని ఎదురుకునే సెక్షన్ లు కూడ ఉన్నాయి అందరు మీరు మీ ఆరోగ్యం తో పాటు సోసియల్ వర్క్ ఉచితంగా సేవలు అందిస్తున్న మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది కీ కృతజ్ఞతలు తెలుపుతూ అలానే ఇలాంటి ప్రోగ్రాం లు మనం మరిన్ని



కలిసి చేసుకుందాం అని తెలియచేశారు
ఈ కార్యక్రమం లో సివిల్ జడ్జి జూనియర్ డివిజన్, రాయదుర్గం రమ్యా గారు, లాయర్స్,నాగప్రభ రికార్డు అసిస్టెంట్ ,ఏరియా హాస్పిటల్ ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి, ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, అకౌంటెంట్ లోకేష్,ఏ ఎన్ యం నాగమణి, ఔట్రీచ్ వర్కర్స్ సుధా, మంగళమ్మ, కే సుధ, లక్షి, భారతమ్మ, ఇందిరమ్మ, పరమేశ్వర, పీర్ ఎడ్యుకేటర్స్, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు


## యాడికి మండలంలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం యాడికి మండలంలోని పలు ఎరువుల దుకాణాలపై అనంతపురం ఏ డి ఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. యాడికి మండల కేంద్రంలోని శ్రీ వెంకట్ ఫర్టిలైజర్స్, సుఫలా ఫర్టిలైజర్స్ అలాగే రాయల చెరువులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణాలను అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా శ్రీ వెంకట్ ఫర్టిలైజర్స్ దుకాణంలో ఒక ఫారం గడువు ముగిసినప్పటికీ అమ్మకాలు కొనసాగించినట్లు, అలాగే రైతులకు ఇచ్చే బిల్లుల్లో అవసరమైన వివరాలు నమోదు చేయకుండా బిల్లులు జారీ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఫ్యాక్ట్ కంపెనీకి చెందిన 38 టన్నుల ఎరువులు, మొత్తం విలువ రూ. 7,44,405 సీజ్ చేసి కోర్టుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా పాల్గొన్నారు


## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన యాడికి మండల టిడిపి నాయకులు



యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమీక్ష సమావేశాల్లో యాడికి మండల టిడిపి అధ్యక్షుడు దడియాల ఆదినారాయణ, తాడిపత్రి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, కార్యకర్తల బాధ్యతలు, నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పార్టీ శక్తిని పెంచే వ్యూహాలు వంటి అంశాలపై నేతలకు పైస్థాయి నాయకత్వం సూచనలు అందించింది. పార్టీ విస్తరణ, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందన వంటి విషయాలు సమావేశాల్లో ప్రధానంగా చర్చించబడ్డాయి. సమీక్ష అనంతరం నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకుని స్థానిక అంశాలపై ఆయనతో చర్చించారు

## వాజ్ పాయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న యాడికి మండల బిజెపి నాయకులు



యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ శుక్రవారం అనంతపురంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర రాష్ట్ర స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో యాడికి మండల బిజెపి అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వద్ది రాజశేఖర్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పాయి గారి పాలనలో జాతీయ ఐక్యత సమగ్ర అభివృద్ధి విధానాలు దేశానికి సరికొత్త దిశను చూపించాయని, పొక్రాన్ అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచ దేశాలకు మన భారత దేశ సత్తా చాటి చెప్పారన్నారు, మంచి విలువలు సిద్ధాంతం కలిగిన మహోన్నత వ్యక్తి వాజ్ పాయి అని నేడు ప్రధాని మోదీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ జనార్ధన్, జయరాముడు,వేణుగోపాల్, రంగం మురళీకృష్ణ, యుగంధర్, గంగాధర్ రెడ్డి, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే వృద్ధాశ్రమంలో చింతకుంట జాకబ్ భార్య సరోజమ్మ వీరిద్దరి జ్ఞాపకార్థమై ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. చింతకుంట సరోజమ్మ వర్ధంతి సందర్భంగా వారి కొడుకులు ప్రభుదాస్, దేవదాస్, ఇమ్మానుయేల్, కూతుర్లు సుభాషిని ,వసుంధర మరియు కోడలు ,అల్లుళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు వీరి కుటుంబం అంతా వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థ నిమిత్తమై అగాపే ఆశ్రమంలో భోజనాలు నిర్వహించాలని ఆశ కలిగి వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం చేశారు. వారి కుటుంబ ఆదరణ కొరకై ఆశ్రమంలో నివాళులర్పించారు. అన్నదానం చేసినందుకు ఆశ్రమ ఫౌండరు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన



ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని ఊరగాద్రి కళ్యాణమండపంలో శుక్రవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌కు ప్రజలు విశేష స్పందన తెలియజేశారు. చేనేత నాయకుడు కొత్త శ్రీనివాసులు రెండవ వర్ధంతి పురస్కరించుకుని నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఉదయం నుంచే ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

శిబిరానికి వచ్చిన వారికి జనరల్ చెకప్, షుగర్, బీపీ, కంటి పరీక్షలు తదితర ఆరోగ్య సేవలను నిపుణులైన వైద్యుల బృందం అందించింది. మొత్తం 200 మందికి పైగా లబ్ధి పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొత్త, స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రద్ధగా వచ్చిన ప్రతీ రోగికి అవసరమైన మందులు, సలహాలు అందించి శిబిరాన్ని సఫలీకృతం చేశారు.

ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువ చేసేందుకు ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తామన్నారు నిర్వాహకులు

## ధర్మవరం పట్టణంలో 1098 మంది పదో తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ



పుట్టపర్తి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1098 (వెయ్యినితోంబైనిమిది) మంది పదో తరగతి విద్యార్థులకు సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం గురువారం ధర్మవరం కాలేజ్ గ్రౌండ్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని విద్యార్థులకు సైకిళ్లను స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ...,, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులు విద్యలో ఇంకా ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించడం సంస్కృతి సేవా సమితి ముఖ్య లక్ష్యమని అన్నారు. సైకిళ్లు విద్యార్థులకు ప్రయాణానికి ఉపయోగపడటమే కాకుండా, సమయాన్ని ఆదా చేసి, విద్యాపై మరింత దృష్టి సారించేలా చేస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ గారు మాట్లాడుతూ,.... విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ఇలాంటి సానుకూల కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ధర్మవరంలో విద్యా రంగం అభివృద్ధి దిశగా జరుగుతున్న చర్యలను ప్రశంసించారు. ధర్మవరం కాలేజ్ గ్రౌండ్‌లో వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాయదుర్గంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..



రాయదుర్గం, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

పట్టణములో సెమి క్రిస్మస్ వేడుకలు పాస్టర్లు కు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఘనముగా జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అఖిల భారత క్రైస్తవ మహాసభ బళ్ళారి జిల్లా అధ్యక్షులు బేతేలు మినిస్ట్రీ ఫౌండర్ దైవజనులు నుంకేస్ డేవిడ్ మాట్లాడుతూ దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను దేవుని కుమారుడు

ప్రభువైన యేసుక్రీస్తు తగ్గించుకొని పశువుల పాకలో

జన్మించాడు యేసుక్రీస్తు పరిశుద్ధ జననము వలన లోకానికి శాంతి సమాధానము వచ్చిందని యేసుక్రీస్తు ప్రేమ దయ కల్గి ఉన్నాడు ఆ ప్రకారము మనమందరము కష్ట సమయములో ఆపద లో ఉన్నవారికి మనము జాలి దయ గుణములు కల్గి జీవించాలని వచ్చిన పాస్టర్లు కు మరియు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అఖిల భారత క్రైస్తవ మహా బళ్లారి జిల్లా అధ్యక్షులు బేతేలు మినిస్ట్రీ ఫౌండర్ ప్రసంగీకులు నుంకేస్ డేవిడ్ వాక్య సందేశమును వివరించారు దేవుడు మనలను ఎంతగానో కాపాడి ఇంకను ఉజ్జీవము కలిగి దేవుని సేవలో సాగిపోవాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ జాన్ పాల్ జాన్సన్ డేవిడ్ తెలిపారు సెమి క్రిస్మస్ కేక్ కట్ చేసుకొని సంతోషము తోను సంబరాలు చేసుకున్నారు దేవుని దయలో వచ్చిన ప్రసంగీకులు చేతుల మీదుగా ముందస్తు క్రిస్మస్ నిత్యవసర వస్తువులు సేవకులకు మరియు ఇబ్బందులో ఉన్న వారికి పంపిణీ చేశారు దేవుని కృపలో బళ్లారి జిల్లా బేతేలు మినిస్ట్రీ ద్వారా పొందుకోవడము చాల సంతోషముగా ఉందని, దేవుని లో సేవకులు ఆనందించారు ఈ కార్యక్రమములో రాజు, సమూయేలు, చందు ,తిమోతి జయపాల్ ,డేవిడ్ పాల్ బళ్ళారి టీం దైవ సేవకులు శంకర్, వన్నూరు స్వామి అనేకులు పాల్గొన్నారు

## హావలిగి గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తం - ప్రధాన రహదారి పై ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్ మండలం హావలిగి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామంలోని ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు తాండవం చేస్తూ రోజువారీ రాకపోకలను అడ్డుకుంటోంది.

కర్ణాటక%–%అంధ్ర ప్రధాన మార్గం దారుణ స్థితి

కర్ణాటక బళ్ళారి వైపు నుండి ఉరవకొండకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ఈ మార్గం మీదుగా ప్రయాణిస్తాయి. అయితే కర్ణాటక బోర్డర్ నుండి పాల్తూరు వైపు రహదారి పూర్తిగా దెబ్బతిని,

కంకర బయటపడటం

గుంతలు పెరగడం

డ్రైనేజీ నీరు రోడ్డుపైకి వచ్చి నిల్వవ్వడం

వంటి సమస్యలతో వాహనదారులు భారీ ఇబ్బందులు పడుతున్నారు.

హావలిగి గ్రామంలో డ్రైనేజీ మరింత భయంకరంగా

హావలిగి గ్రామానికి చేరుకున్న తర్వాత ఈ పరిస్థితి మరింత తీవ్రమవుతోంది. డ్రైనేజీ నీరు నేరుగా ప్రధాన రహదారిపై ప్రవహిస్తూ దుర్వాసనతో పాటు, రోడ్డుపై జారిపోయే ప్రమాదాన్ని కూడా పెంచుతోంది. గ్రామస్తులు పలుమార్లు సమస్యను ప్రస్తావించినా అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన రోజూ ఈ మార్గంలో గుండా వెళ్లే అధికారులు కూడా ఈ దారుణ పరిస్థితిని చూసి కూడా చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆక్షేపణలకు దారితీస్తోంది. "రోడ్డుపై డ్రైనేజీ నీరు ఉండడం వల్ల పిల్లలు, మహిళలు, వృద్ధులు పడిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది%ౌ% కానీ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు" అని గ్రామస్తులు పేర్కొన్నారు.

ప్రజల డిమాండ్

రహదారి పునర్నిర్మాణం

డ్రైనేజీ లైన్లను సరిచేయడం

బ్లాకేజీలు తొలగించడం

రోడ్డు గుంతలను తక్షణం పూడ్చడం

అనే చర్యలను వెంటనే చేపట్టాలని కోరుతున్నారు

## విద్యార్థులని పరామర్శించిన జెసి ప్రభాకర్ రెడ్డి



ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

ఇటీవల అనంతపురం పట్టణం కె ఎస్ ఆర్ నర్సింగ్ కాలేజ్ నందు నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ ఎస్సి నంబర్ వన్ హాస్టల్ నందు ఉంటున్న ముచ్చుకోట గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థినులు హాస్టల్ వార్డెన్ తిట్టింది అని మనస్థాపం చెంది వాస్మల్ తాగడం జరిగింది. వీరిని హాస్టల్ సిబ్బంది గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు .నేడు విషయం తెలుసుకున్న గౌరవ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ శ్రీ జెసి ప్రభాకర్ రెడ్డి గారు విద్యార్థులని పరామర్శించి వారి సమస్యను తెలుసుకొని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చూడాలని హాస్టల్ సిబ్బందికి తెలియచేస్తూ విద్యార్థులకు మీకు అండగా ఉంటానని , మీకు ఏదైనా సమస్య వస్తే తనకు లేదా తన కార్యాలయానికి తెలియచేయాలని చెప్పి విద్యార్థినులకు మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగింది.

## అటల్-మోదీ సుపరిపాలనా యాత్రలో దగ్గుపాటి సౌభాగ్య.



ఉరవకొండ, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

అనంతపురం గుత్తి రోడ్ వద్ద శుక్రవారం భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిదా రాజు ని, అనంతపురం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి సౌభాగ్య , జిల్లా మహిళలతో కలిసి మహిళా మోర్చా తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు.అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేలా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, మంత్రులు, శాసనసభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అంబేద్కర్ విగ్రహం కోసం రూ.20,000 విరాళం



శింగనమల, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

గార్లదిన్నె మండలం కనంపల్లి గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల మాజీ ఎమ్మెల్యే పద్మావతి రూ.20,000 విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళాన్ని విగ్రహ నిర్మాణ నిర్వాహకులకు వైఎస్ఆర్‌సీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రి స్వామి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.విరాళాన్ని అందించినందుకు ఆలూరు దంపతులకు కనంపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ గార్లదిన్నె మండలం నాయకుడు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తంగా నిలిచిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



యాడికి, డిసెంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండలము చింతలాయపల్లి గ్రామానికి చెందిన వృద్ధ మహిళ సికాయ మద్దెమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. మద్దెమ్మకు కొడుకులు లేకపోవడం, ఒక్క కూతురు మాత్రమే ఉండటంతో అంత్యక్రియల నిర్వహణలో ఇబ్బంది ఎదురైంది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి చింతలాయపల్లికి వెళ్లి మద్దెమ్మకు చెందిన కుటుంబ సభ్యులతో కలిసి వారి సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలను పూర్తి చేశారు. అంత్యక్రియల నిర్వహణకు సహాయం చేసేందుకు ఎవరూ లేని పరిస్థితిలో ముందుకు వచ్చి, అన్ని కార్యక్రమాలను స్వయంగా నిర్వహించిన ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ మద్దెమ్మ మనవడు కంబగిరి అభినందనలు తెలిపారు. అంత్యక్రియలకు ఎవరూ లేక ఇబ్బంది పడుతున్న వారికి ఆపన్న హస్తంగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగానీ ధ్రువ నారాయణ, సభ్యులు చింతా నరసింహా, హరీష్ బాయ్ తదితరులు పాల్గొన్నారు

AP 4PG 13 12 2025 SATURDAY qxp_Layout 1 13-12-2025 06:30 AM Page 3











# కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

# మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?



ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సౌంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

## ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర




ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

## ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు



1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.
3. జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.
4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో థర్మోజనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.

# త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

## త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

## ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్స్యూల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సిండ్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతి-సారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

# అరుదైన మౌలిక నీలం పసుపు



## కొబ్బరినూనె,కరివేపాకుతో నూనె..

కొబ్బరినూనె గురించి తెలియని వారు ఉండారు. దీనిలోని పోషకాలు ఆయుర్వేదం ప్రకారం జుట్టుని సంరక్షిస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టు షాఫ్ట్‌లోకి చొచ్చుకుపోయి ప్రోటీన్‌లా పని చేస్తుంది. ఇక కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టుని పెరిగేలా చేస్తాయి. ఈ రెమిడీని ఉపయోగించడానికి పాన్‌లో కొబ్బరినూనెని వేడి చేసి కొన్ని తాజా కరివేపాకులు వేయండి. దీన్ని వేడి చేసి చల్లారనివ్వండి. దీనిని జుట్టుకి మసాజ్ చేయండి. ఓ రాత్రంతా అలానే ఉంచొచ్చు. లేదా 30 నిమిషాల పాటు ఆగిన తర్వాత షాంపూ చేయండి.

## భృంగరాజ్..

భృంగరాజ్.. ఈ మధ్యకాలంలో ఎక్కువ పాపులర్ అవుతున్న మూలిక ఇది. ఇప్పుడంటే సిటీల్లో ఉన్నవారికి తెలుస్తుంది. కానీ, అంతకుముందు గ్రామాల్లోని వారికి ఇది తెలుసు. ఈ చెట్టులో ఎక్కువగా ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తాయి. నూనెలో ఈ ఆకులు వేసి మరిగించి అది గోరువెచ్చగా అయ్యాక తలకి రాసుకోవాలి. ఇది స్కాల్ప్‌ని బలంగా చేస్తాయి. నిద్రపోయే ముందు తలకి రాయడం వల్ల జుట్టు రాలే సమస్యలు తగ్గుతాయి.

## ఉల్లిపాయ రసం..

ఉల్లిపాయ రసం కూడా జుట్టు పెరిగేలా చేస్తుంది. దీనిలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టుని బలంగా చేస్తుంది. ఉల్లిరసాన్ని కొబ్బరి నూనెలో కలిపి అందులోనే మందార, కరివేపాకు ఇతర మూలికలు వేసి ఆయిల్‌ని మరిగించి గోరువెచ్చగా అయ్యాగా తలకి రాయాలి. దీని స్కాల్ప్, హెయిర్‌కి మసాజ్ చేయాలి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచండి.

## ఉసిరి పొడి..

ఉసిరి పొడిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని రాయడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్‌ని ఉత్పత్తి చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. అందుకోసం ఉసిరి ప్యాక్ వేసుకోవచ్చు. ఉసిరిపొడిని నీటితో కలిపి జుట్టుకి ప్యాక్ వేసుకోవాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గి బాగా పెరుగుతుంది.

# కడుపులో మంటగా ఉందా? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే ఉపశమనం

ఛాతిలో లేదా కడుపులో మంట, కడుపు ఉబ్బరంగా అనిపించడాన్ని గ్యాస్ ప్రాబ్లం అని చెబుతుంటాం. మనలో ఎవరో ఒకరు ఈ సమస్యను ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొనే ఉంటాం. కడుపులో గ్యాస్ చేరినపుడు భుక్తాయాసంగా ఉంటుంది. గ్యాస్ పైకి లేదా పక్కలకు విస్తరించినపుడు రకరకాలుగా నొప్పి కూడా వస్తుంది. దీని కోసం మాములుగా యాంటీసీడ్స్(%ూత్ఖుఎఆఎం%) వాడుతుంటారు. ఇవి ఎక్కువ కాలం పాటు వాడితే కిడ్నీల మీద దుష్ప్రభావం పడుతుంది. అలా అని మందులు వేసుకోకపోతే రోజువారీ జీవితంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కనుక ఇతర దుష్ప్రభావాలు లేకుండా చిన్న చిన్న చిట్కాలతో కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

ఆయుర్వేద వైద్యులు డాక్టర్ డిక్సా భావ్ సర్ సవలియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా అసిడికి కొన్ని చికిత్సల గురించి తెలిపారు. వయసు పెరిగే కొద్దీ పిత్త గుణం ఆధిపత్యం చూపుతుంది. వాత, కఫ దోషాలు బాల్యంలో, ఇంకా వృద్ధాప్యంలో ఎక్కువ ఆధిపత్యంలో ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.

మనం తీసుకునే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని సావలియా పేర్కొన్నారు. ఈరోజుల్లో చాలా మంది కంటికి నచ్చింది లేదా రుచి బావుందని తినేస్తున్నారు. ఫలితంగా జీర్ణసంబంధ ఇబ్బందులు వస్తున్నాయి. అంతేకాదు, పెరిగిన ఒత్తిడి కూడా అసిడిటి సమస్య పెరగడానికి మరో కారణం. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం గురించి పట్టించుకోకపోవడం వంటివి కూడా కారణాలే అని అభిప్రాయపడ్డారు. 12 వారాల పాటు తీసుకోవాల్సిన ఆయుర్వేద చికిత్సల గురించి మూడు రకాల చిట్కాలను వివరించారు "శరీరంలో మాత్రమే కాదు మనసులో కూడా చేరిన పిత్తం తగ్గించి మీ అసిడిటీ సమస్య నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది" అని చెప్పారు.

## ధనియాల కషాయం

ఒక గ్లాసు అంటే దాదాపు 300 మి.లీ. నీళ్లు తీసుకొని దానిలో ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, 5 పుదీనా ఆకులు, 15 కరివేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ కషాయాన్ని వడకట్టి పరగడుపున తీసుకోవాలి.

## సోంప్



ప్రతి భోజనం తర్వాత ఒక టీ స్పూన్ సోంఫ్ నమలడం ద్వారా కూడా కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం దొరుకుతుంది.

## రోజ్ టీ

ఒక కప్పు అంటే దాదాపు 150 మి.లీ. నీళ్లు తీసుకుని 3 నిమిషాల పాటు మరిగించాలి. దానికి కొన్ని ఎండు గులాబి రేకులను చేర్చి మూత పెట్టి ఉంచాలి. 5 నిమిషాల తర్వాత వడగట్టి తీసుకుంటే మంచిది. దీన్ని రాత్రి నిద్రకు అరగంట ముందు తాగితే మంచి గుణం కనిపిస్తుంది.

ఇలా.. 12 వారాల పాటు పైన సూచించిన చిట్కాలు పాటించి చూడండి. తప్పకుండా మీ సమస్య దూరం అవుతుందని ఆమె హామీ ఇస్తున్నారు. కొందరు క్రానిక్ అసిడిటీతో కూడా బాధ పడుతుంటారు. వీటికి ఆయుర్వేదంలో మంచి పరిష్కారాలు ఉన్నాయని ఆమె తన పోస్ట్ లో వివరించారు.

AP 4PG 13 12 2025 SATURDAY qxp_Layout 1 13-12-2025 06:30 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com